## కామెడీ కథ

మధ్యాహ్నం రెండవుతోంది. పనులన్నీ తెమల్చుకుని ఇలా నడుం వాల్చానో లేదో కొం పలంటుకుపోతున్నట్టు ఫోను ఒకటే గోల. అనుకున్నట్టే ప్రమీలే. మా చి న్నాడబడుచు. ఈ ఊళ్లోనే రెండు వీధులవ తల వుంటారు.

''ఇప్పుడు రెండున్నరకి తః కుండా టి.వి.చూడు వదినా. అమ్మని కూడ మాడ మను. చూసాక నాకు ఫోను చేసి ఎలా వుందో చెప్పు'' అంది. సరే, నేను ఆ చేత్తోనే ఫ ంట్లో హేమసుందరిగారితో పేకాడుతున్న మా గారికీ వార్త చేరేసి టి.వి.మ్యూట్‌లో పెట్టి సోఫా పడు కున్నాను.

అడపాదడపా ఏదో ఒక కార్యక్రమంలో ప్రమీల టి.వి.లో ప్రత్యక్షమౌతూనే వుంటుంది చర్చా వేదికలూ, సాహిత్య గోష్టులూ, ప్రశ్నో లూ,

# సెవెన్ టీన్ హెవెన్

వెరైటీ ఇంటర్వ్యూలు, సమస్యలూ, ాధా నాలూ, పాటలూ, పద్యాలూ ఇలా ఏ ఒక వంకతో దూరదర్శన్‌లో దర్శనమివ్వక తే ఆ అమ్మాయికి తోచదు.

సాహిత్యం, సంగీతం, సంఘసేవ, సిని పరి జ్ఞానం ఏదీ కానీండి నాలుగు గోడల మధ్య ంణగా రిపోవడం ప్రమీల భరించలేదు. సూటిగ ప్రజల లోకి ప్రజా హృదయాలలోకి దూసుకు వాలి. అప్పుడే వాటికి నిర్దేశించిన ప్రయోజనం నేరు తుందన్నది ఆ అమ్మాయి నిశ్చితాభిప్రాయం. అందుకు పవర్‌ఫుల్ మీడియా టి.వి.నే క . అఫ్ కోర్స్ డైలీ, వీక్లీ పత్రికలు కూడా.

అందుకని ఏదో విధంగా సందు చేసు ని ఆ బొమ్మల్లో, కాయితాల్లో దూరిపోవడం ప్రమీల జీవిత ధ్యేయం. ఆ ధ్యేయ సాధనకు ఎంతటి త్యాగా నికైనా వెనుదీయదు. ప్రస్తుతం మిగిలిన ాలని కాస్త అసింటాపెట్టి తన సేవలను సాహితీ ానికి మాత్రం పరిమితం చేసుకుంది. అ షిలో భాగంగా... వచన కవితలతోపాటు హై ాలు, నానీలు కూడా రాస్తోంది. ఉత్తరాలు సరేస మినీ వ్యాసాలు, శ్రీవారితో చూపులు కలిసిన వే అత్త గారి అంతరంగం, ఆడబడుచులతో ఆ స్థలు, మాయింటి దీపాలు, ఇరుగూ-పొ గూ, ఇక్కట్లూ-ముచ్చట్లూ, చీరల ఎన్నికలో ళకు వలు, శ్రీవారి చిటపటలు, నేను సిన మొదటి సినిమా, నా జీవితాన్ని మార్చి సీరి యల్, మా ఊరు, ఒక మధుర స్మృతి, సంగీతం-సంసారం, వంటింట్లోంచి బైటకు రండి, పడగ్గదిలోంచి పారిపోండి, ఓ మహిళా! రేపునీదే, గృహిణి ఆరోగ్యం, గృహానికి సౌభాగ్యం... ఇలా ఇంకా అనేక ఇలాంటి రచనలు పుంఖానుపుంఖంగా పాఠకలోకం మీద గుప్పి స్తోంది.

టి.వి. ఒక్కసారి 'ఖంయ్' మనడంతో ఉలిక్కి పడ్డాను. మా అత్తగారు వచ్చి మ్యూట్ ఆఫ్ చేసి విందు భోజనానిక్కూచున్నట్టు కూర్చున్నారు. టి.వి. తెరమీద మా ఆడబడుచు కన్నుల పండుగ్గా కనపడుతోంది. ఇంకా ఇద్దరు ఆడవాళ్ళు, ముగ్గురు మగవాళ్లూ కూడా వున్నారు. ఇద్దరు ఆడ వాళ్లూ బాగా వయో వృద్ధులు. మగవాళ్ళు నడి వయసు దాటిన వాళ్లు. మా ఆడబడుచు తన ఆశ యాలకు తగ్గట్టుగా ధగ ధగ లాడుతోంది. మిగిలిన వాళ్లూ డాబుగానే వున్నారు.

మగవాళ్లు ఊరూ పేరూ ఉద్యోగంతో పరిచ యాలు సరిపెట్టారు. కానీ ఆడవాళ్లు మాత్రం ఫలానా వారి కూతుర్నీ ఫలానా వారి కోడల్నీ అని ప్రవర చెప్పుకుని అంతటితో తృప్తి చెందక, భర్త గారి ప్రోత్సాహంతో ఇంత బృహత్కార్యం చేపట్టా మని ముసి ముసి నవ్వులూ, చిరు చిరు సిగ్గులూ మధ్య ప్రకటించారు. మా ప్రమీల ఇంకో అడుగు ముందుకేసి భర్త ప్రోత్సాహంతోబాటు యిద్దరు పాపలు అమోఘ, అద్భుతల సహకారం కూడా తన పురోభివృద్ధికి కారణం అని చెప్పింది.

అంతా రణగొణ ధ్వనిగా వుంది. నాకు ఒకటే కునికిపాట్లు. నిద్ర ముంచుకు వచ్చేస్తోంది. అంత భాగ్యం కూడానా!

ఇంతలో ఒకాయన స్టేజి నాటకాల స్టైల్లో ఒక పద్యం మొదలుపెట్టాడు. మాంచి ఎత్తుగడతో రెండు పాదాలు సాగి అక్కడ బ్రేకేసినట్టు టక్కున ఆగిపోయింది. కాసేపు నట్టుతూ, నట్టుతూ ముందుకీ, వెనక్కీ ఊగాక నిర్వాహకులు కలగజేసు కుని ఊ వెనక్కి, వెనక్కి అని బండి వెనక్కి నడి పించి, ఇంకా, ఇంకా ఆ మళ్లీ మొదటికి రండి అని సూచనలు యిచ్చి మొదట్నించీ మొదలెట్టించారు. ఈసారి కూడా రెండు పాదాలయ్యేసరికి ఇదివర కటి చోటే మళ్లీ ధనామని ఆగిపోయింది. మళ్లీ వెనక్కి..మొదటికి ఇలా రెండు మూడుసార్లు రాక పోకలు జరిగాక నిర్వాహకులు మిక్కిలి నిరాశ చెంది ''ఇంక వొదిలేయండి, లాభంలేదు. పోనీ ఇదే అక్షరం మీద ఇంకేదైనా పద్యం చదవగలరా'' అని అతిదీనంగా వేడుకున్నారు.

''రా మీదైతే చదువుతానండీ..''

''కా అండీ కామీదే చదవాలి మీరు''

''అలా అయితే శ్లోకం చదువుతానండీ కాళిదా సుది'' అన్నాడు ఊరిస్తున్నట్టు.

''శ్లోకం కాదండీ బాబూ పద్యం. పద్యమే చద వాలి, సరే, పోనివ్వండి, అమ్మా, మీరు చదువు తారా,కా, కామీద''

ఒకావిడ రహస్యం చెప్తున్నట్టు ఎవ్వరికీ వినపడ కుండా మొదలుపెట్టింది.

''అమ్మా! మీరేమంటున్నారో ఎవ్వరికీ విన పడ్డం లేదు. గట్టిగా ఇంకొంచెం గట్టిగా, ఫర్వాలేదు, ఫర్వాలేదు వయోభారం చేత కంఠనాడులు సహక రించడం లేదన్నమాట. కానివ్వండి. మీరు ఉత్సా హంతో మా కేంద్రానికి రావడమే అభినందించతగ్గ విషయం.''

''అయ్యా, ఇప్పుడు మీరు... ఆ.. ఆ.. బాగ వత కాదు భా ఒత్తు భా భాగవత మీరు కూడా అనాలండీ, అనండీ కాపోతే నేను నేర్చుకుందుకా, భాగవతాపచారము, అని మళ్లీ చదవండి, ఆ అలా

''నాకు కా మీద పద్యం గుర్తొచ్చిందండీ నే చదువుతాను''

''నేను కూడా ఇంకో పద్యం చదువుతా నండీ.''

''మరి నేనండీ, నేను పద్యంతోపాటు దండకం కూడా చదువుతాను.''

ఇంతలో ప్రమీల క్లోజప్‌లో కనిపించింది. ''నేను కృష్ణ శతకంలో పద్యం చదువుతానండీ. ఈ పద్యం వల్ల నేను నా నాలుగో యేటే చాలా స్ఫూర్తి పొందడం జరిగింది. మా పితామహి కాదెడ్డుల కన కదుర్గాంబగారు-సహస్రమాసజీవి-ఆవిడ నాకీ పద్యం నేర్పడం జరిగింది'' అంటుండగా

''అమ్మా, మీరు పద్యం చదవండి చాలు, ఉపో ద్ఘాతం వద్దు..''


ప్రమీల కంఠం ఖంగుమంది.

''దండమయా విశ్వంభర
దండమయా పుండరీక దళనేత్ర హరీ
దండమయా కరుణా నిధి
దండమయా నీకు నెపుడు దండము కృష్ణా''

''చాలా బావుంది. చక్కని పద్యం ఎంచక్కా చదివారు. అయ్యా మీరు ట, ట మీద..''

''ఆ..ఆశుకవిత్వం అనుమతించం స్వామీ! సమయాభావం..''

ఇంతలో ంకో కరు...''నేనింక చదవ ండీ, నాకు హఠాత్తుగా ( ్యస్థత



చేసింది..''

ఉన్న ట్టుండి శబ్దం రావడం ఆగిపో యింది. బొమ్మలు కిందికీ పైకి కాసేపు గంతులేసి రకరకాల చీరల డిజైన్లలోకి మారాయి. ఆవిడ కడుపు చల్లగా మా అత్త గారు టి.వి. ఆపేశారు. సర్వేజనాస్సుఖినోభ వంతు.

★ ★ ★

సంక్రాంతి పండగ ముందు ముగ్గుల పోటీలు, వంటల పోటీలు కవితలు పోటీలు జరిగాయిట. మూడింట్లోనూ ప్రమీ లకు ప్రైజులు వచ్చాయి. పిల్లల క్లబ్బులో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో లంబాడీ వేషం వేసిందిట. దాని క్కూడా ప్రైజు వచ్చింది.

ఓ రోజు సాయంత్రం ఈ పోటీల ఫోటో ఆల్బమ్ తీసుకుని మా యి ికి వచ్చింది. మా అత్తగారు ఆ ఫోటోలు పత్రి ుగా ఆప్యాయంగా చూసి ఓ అమూల్యమైన సల యిచ్చారు. ''నీ పేరు మోగిపోవాలంటే మ ు సబ్జక్ట్ తీసుకుని డైలీ సీరియల్ రాయి. నీ ర పెట్టా వుంది. నాకు తెలుసు'' అని.

''సీరియల్ రాయడం ఎంతసేపు? నే యి రాసే స్క్రిప్ట్ ఫెయిర్ చెయ్యడం మాత్రం నీ డ ్యటీనే వదినా, నాకు టైముండదు'' అంది.

ఏమనాలో తెలీక తల ఊపాను.

★ ★ ★

పొద్దుటి పూట. కోతల సమయం.

ఊడ్చుకు పోయాయి. కోతలు ందల య్యాయి.

నేను వజ్రాయుధం లాంటి కత్తిపీట, త్రం లాంటి కూరలగుట్ట ముందేసుక్కూచుని ్సరా మంగా తరిగి పోస్తున్నాను.

మావారు వరం డాలో కూచుని తదేక దీక్షతో సౌందర్య కాంక్షతో గడ్డం చేసుకుంటున్నారు. కొండొకచో కోసుకుంటు న్నారు. పిల్లలు పెన్సిళ్లు చెక్కు కుంటున్నారు. సందర్భానుసా రంగా ఒకళ్లనొకళ్లు రక్కుకుంటు న్నారు.

కరెంటు కోత సరేసరి.

మా అత్తగారు పెరట్లో పువ్వులు కోస్తున్నారు. అంతేకాక గోడమీంచి హేమసుందరిగారితో ''మా పెద్ద బ్బాయి క్వార్టర్సులో కరెంటు పోవడం అంటే ఏమిటో ఎరగం. ఇప్పటికీ ఇరవై ఏళ్ళ నించీ అక్కడే వుంటున్నారు. పాలు పొంగించిన్నాడు వేసిన ఫ్యాన్లూ, లైట్లూ ఇప్ప టివరకూ అలా విష్ణుచక్రాల్లా తిరుగుతున్నాయి. చందమామల్లా వెలుగుతున్నాయి. ఆగినా, ఆరినా ఒట్టు. పవరు కట్టూ లేదు. బిల్లు కట్టడమూ లేదు. అంతా ఆఫీసు వాళ్లే చూసుకుంటారు'' అంటూ ఎడాపెడా కోసేస్తున్నారు.

ఇంతలో ప్రమీల వచ్చింది. ''వదినా, నేను ఇంపార్టెంట్ పని పై వెళ్తున్నాను. మళ్లీ పిల్లలు స్కూలు నించి ఇంటికి వచ్చే వేళకి వచ్చేయాలి. నువ్వు నాకు చెప్తానన్న రెసిపీస్ నాలుగూ రాసేసి వుంచు. తప్పకుండా మరిచిపోకు. చాలా అవసరం.

అనూరాధ

అది చెప్దామనే వచ్చాను. ఇవాళ మధ్యాహ్నం సిటీ ఛానల్‌లో నా ఐటమ్స్ వస్తాయి చూడండి.''

''అది సరే. పొద్దున్నే నువ్వింత తీరిగ్గా బైల్దేరావేమిటి? వంటా, పిల్లల స్కూలూ, మీవారి ఆఫీసూ'' అని అడిగాను.

''ఇవాళ 'ఫ్రూట్ డే' కదా వంట వుండదు. ఓ! నీకింకా చెప్పలేదు కదూ, ఈమధ్య రాలేదుగా. అసలు... చెప్తానిను..'' అంటూ డైనింగ్ ఛైర్‌లో చీర నలక్కుండా సర్దుక్కూచుని మొదలుపెట్టింది.

''మొన్నామధ్య వంటింటి గురించిన వచన గేయం ఒకటి చదివా వదినా. నిజంగా ఎంత ఇంప్రెస్ అయ్యానంటే 'ఛీ! ఇన్నేళ్ళు నించీ వంటింట్లో పడి, వండి పెట్టి ఎంత బుద్ధి తక్కువ పనిచేశాను' అని ఒకటే బాధ. అసలు వంటింటి మొహం చూడాలంటే డోకొచ్చినంత పనైందనుకో. తర్వాత నెమ్మదిగా ఆలోచించి ప్లాన్ చేశాను. వారంలో ఏడు రోజుల్లో ఒక రోజు ఫ్రూట్ డే. అంటే ఆ రోజంతా కావలసినన్ని పళ్లు తినడం. ఏ పళ్లు యిష్టమైతే అవి. రెండో రోజు స్వీట్ డే. ఆ రోజంతా తినగలిగినన్ని స్వీట్స్ తినడం. మూడవ రోజు వెజ్ డే. కీరా, టమేటో, కారెట్, కొబ్బరి ఇలా పచ్చికూరలు తినడం. ఈ మూడు రోజులూ, అన్నం, సున్నం ఏమీ వుండదు. అసలు వంటింట్లోకే వెళ్లక్కర్లేదు.

నాలుగోరోజు నాన్ వెజ్ డే. అంటే ఆరోజు అన్నం వండుకుంటాం. కానీ, కూరలూ అవీ వండం. అన్నం, ప్లెయిన్ పప్పు పెరుగు, అంతే! మరీ తిన లేకపోతే ఇంట్లో వున్న ఊరగాయ వేసుకోడం. అంతేకానీ ఇంకేం వండడం వుండదు. కుక్కర్‌లో పప్పూ, బియ్యం పెట్టెయ్యడంతో వంట అయిపోవాలి. ఫినిష్.

అయిదోరోజు టిఫిన్ డే. బైట నించి ఎవరిక్కా

వలసిన టిఫిను వాళ్లు తెచ్చుకు తినడం.

ఆరోరోజు ఫుల్ మీల్ డే. ఆరోజు అ అయి టమ్స్‌తో వంట చేస్తాను. కానీ ఒక పూటే

ఏడవరోజు హాలీడే. వంటిల్లు తాళం య్యం. భోజనం, టిఫిన్, కాఫీ అన్నీ హోటల్‌ ఈ ప్రొసీజర్ ఫాలో అవుతున్నప్పటి నించీ ప్రాణం హాయిగా వుందనుకో. టీవీకి పత్రికలకీ ఎ టాఫ్ రెసిపీస్ హాయిగా రాసుకుంటున్నాను. మ ఎంక రేజ్‌మెంట్ వస్తోంది. 'సెవెన్ డేస్ హెవెన్' టైనీ ఆర్టికల్ ఒకటి రాసి పంపాను. ఈ రంలో వస్తుంది. వస్తావదినా నేనడిగినవి తప్పకుం రాసి వుంచు. బై..'' అని వెళ్లిపోయింది.

అలా వచ్చి వెళ్లిన తర్వాత వారం పది జులైనా ప్రమీల ప్రత్యక్షంగా కనపడలేదు. ఫోన్ చేసి దొర కలేదు. రోజులో చాలాభాగం అవుట్ లోనే గడుపుతున్నట్టుంది. వాళ్ల పిల్లలు ఏదో ములో 'అమ్మ వుందా?' అంటూ వస్తున్నారు. ప్పుడో తనే చుక్కల్లే ఊడిపడుతుందిలే అను న్నాం. అలాగే ఓ రోజు సాయంత్రం వచ్చిపడింది. స్తూనే ''కుసిన్ని కూలింగు వాటరియ్యి వదినేయ్. పాను ఫుల్లుగా యెట్టు పేనం కడట్టిపోయింది'' టూ. సోఫాలో కూలబడింది.

'ఇంకో కొత్త కధన్నమాట..'' టూ మంచినీళ్లు తెచ్చిచ్చాను.

ఫ్లాస్కులో కాఫీ కప్పులోకి వంచుతుం 'కాఫీ వొద్దు. టీ యెట్టొదినా, పంచార వొద్దేయే క్కు, సెంశాడు సాలు'' అని నాకు సూచనలిచ్చి

''రాయే అమ్మా. శానా వూసులు యి. సందకాడ, సందకాడ ఏభా సెదువు? కల్లో ఖ'' అని తల్లిని కేకేసింది.

నేను టీ తెచ్చిచ్చి, ''ముందు నీ 'సె డేస్ హెవెన్' ఎలా వుందో చెప్పు'' అన్నాను.

''అయ్యన్నీ ఎప్పుడో మానీసాం. రెం రాల కల్లా యిసుగొత్తేసింది. ఈమద్దినే ఒకావిడ టలె ట్టింది. సందుసివర మిసిని కొట్టుకాడ. బ సెద్ద మడిసి. నాణ్యైన కూర, నాణ్యైన అన్నం. కెట్టి కొయ్యొచ్చు పెరుగు. గుమగుమలాడే సాంబారు. అప్పడం, రెండు కూరలు, రెండు సెట్నీలు. ఓటి పెరుగు సెట్నీ. పొద్దుటేల సీటు. మాపిటేల అర్టిపండు. బోయనం మా దళామత్తుగా వుంటందిలే. తల్లి ముగ్గురం అక్కడే తింటన్నాం. తలకో పదేను రూపాయలు సేనా సీపు. టిపినీ మామూలు 'రయింద్రా యిలాస్' కాడే. మసా ళాదోసి మా సెద్దరుసి...''

ఇంక ఆపకపోతే లాభం లేదనిపించింది.

''ఆహార సౌకర్యాలు బాగానే వున్నాయి. మరి నీ డైలీ సీరియల్ మాటేమిటి? మొదలెట్టావా? బాబ్బాబు, నీకు పుణ్యం వుంటుంది మామూలుగా మాట్లాడు. ఫాలో అవలేకపోతున్నాను'' అని బతిమాలుకున్నాను.

''భలేదానివే. నేను సరదాకి ఇలా మాట్లాడుతున్నాననుకుంటున్నావా. నా సీరియల్ ఈ యాసలోనే వుంటుంది. పదిరోజుల్నించీ ఇలాగే ప్రాక్టీస్ చేస్తున్నాను. ఎండనక వాననక తిరుగుతున్నాను. రిక్షావాళ్ళు, ఇళ్ళల్లో పనిచేసుకునేవాళ్లూ, చిన్న చిన్న వ్యాపారాలూ వృత్తులూ, రిపేర్లూ చేసుకునే వాళ్లూ, వీళ్లూ, వాళ్లూ, ఏవిటి, సమాజంలో అట్టడుగున వున్నవారినీ, వ్యసన పీడితులనీ, బడుగవర్గాల వారినీ శ్రమదోపిడీకి గురి అవుతున్న అభాగ్యులనీ పాత్రలుగా తీసుకుని రాద్దామనుకున్నాను. నా స్వభావం నీకు తెలుసుగా ఎంత చిన్న విషయమైనా పరిశోధించనిదే రాయను. ఎ.సి.రూమ్‌లో కూచుని కష్టజీవుల జీవితాన్ని గురించి ఏం రాస్తాను? అందుకని ఆ స్లమ్ ఏరియాలన్నీ తిరిగి వచ్చాను. అన్ని చోట్లకీ వెళ్లాను. అన్ని టైముల్లో వెళ్లాను. నాకు కావలసిన విషయమంతా తెలుసుకున్నాను. కానీ ఏం రాయాలో ఎలా రాయాలో తెలీడం లేదు.''

నాకు ఆశ్చర్యం వేసింది. ''అదేం? నువ్వు చూసిందీ అర్థం చేసుకున్నదీ రాయి.'' అన్నాను.

ఈసారి నా ఆశ్చర్యం పదింతలు అయ్యేలా ''నా కళ్ళకి వాళ్లు సుఖంగా వున్నట్టే కనపడింది. వాళ్లకేం సమస్యలు లేవు. ఏవిటో వదినా వాళ్ల గురించి కాలే కడుపులు అనీ, అతుకుల బతుకులు అనీ అధోజగత్సహోదరులనీ, పీడిత తాడిత వర్గం అనీ రకరకాలుగా అంటారా, నాకేమో వాళ్లు మన కంటే బావున్నట్టు తోస్తోంది''

''అయితే శ్రద్ధగా వినాల్సిందే చెప్పు''

ఇంకో కప్పు టీ తాగి ఉపన్యాస ధోరణిలో మొదలుపెట్టింది.

''మన మధ్యతరగతి వాళ్లకి మల్లే ఈ కింది తరగతి వాళ్లకి నిరుద్యోగ సమస్య లేదు. పని దొరక్కపోతే విశ్రాంతి తప్ప ఒక్కరోజు ఖాళీగా వుండక్కర్లేదు. పని దొరక్కపోవడం అనే ప్రశ్నే లేదు. రిక్షా తొక్కుతారు, మూటలు మోస్తారు, ఫ్లల్లు కొడతారు. ఈ పనీ, ఆ పనీ అనిలేదు. అన్నీ పనులూ చెయ్యగలరు. సుబ్బరంగా సంపాయించుకుంటారు. సంపాదనలో సగం పైగా తాగుడికి దర్జాగా ఖర్చుపెట్టుకుంటారు.

మనకి మల్లే ఒకళ్లు సంపాయిస్తే యింటిల్లిపాదీ కూచుని తినే పద్ధతి కాదు. చిన్న పిల్లలూ, ముసలివాళ్లూ, ఆడా, మొగా, చూలింతా బాలింతా అందరూ ఏదో పని చేసి దర్జాగా పొట్ట పోసుకుంటారు. కూచుంటే లేవలేని ముసల్ది కూడా జంగిడీలో పుణుకులూ, బజ్జీలు పెట్టుకుని అమ్మి సంపాయిస్తుంది.

ఒక్కపూట పాలు విరిగిపోతే సిలిండరు అయిపోతే మనం అల్లాడిపోతామా. అలాంటిది ఆ పూటకి బియ్యం లేకపోయినా దిగులు పడరు. ఎంతెంత గుండె నిబ్బరాలో. రేపెలాగ అన్న దిగులూ, బెంగా వాళ్లకి ఏ కోశానా లేదు. పి.ఎఫ్‌లూ, ఎఫ్.డిలూ, ఎల్.ఐ.సిలూ లేకపోయినా ధైర్యానికి లోటు లేదు. పెళ్లిళ్లూ, పేరంటాలూ అన్ని ఫంక్షన్లూ, ధూం, ధాం అని చేసేసుకుంటారు.

పంచదార కార్డు వీళ్లకో పెద్ద ఎస్సెట్. అది తాకట్టెట్టుకుని అవసరాలు గడిపేసుకుంటారు. అసలు వాళ్ళ డెవలప్‌మెంట్ కోసం వున్నన్ని ప్లానులు మనకి వున్నాయా? ఎన్నెన్ని పథకాలు! ఎన్ని రకాల అప్పులు, ఎంతెంత రాయితీలు! అయినా మాకేవీ అందడం లేదు. మధ్యవాళ్లు తినేస్తున్నారో అని గోల..''

ఎప్పుడు వచ్చి నిలబడిందో మా పనిమనిషి అవ్యవధానంగా అందుకుంది ''ఇంత కంటశోష ఎందుక్కానీండమ్మగారు! ఒక్కముక్క యినండి. మీరన్నట్టే మీకూ మాకూ ఏం తేడా లేదు. ఒక్కటే తిరకాసు. మీరు తిండికీ, గుడ్డకీ, వుంటానికీ పూట పూటా తడువుకోక్కల్లేదు. మాకు పూట బత్తెం. పుల్ల యెలుగు బతుకు. అదొక్కటే లోటుకానీ మిగిలిందంతా బంగారమే. ఆ ముక్కే రాయండమ్మా'' అని.

ప్రమీల తెరిపిన పడింది. ''కర్రెక్టే. మాబాగా చెప్పావు ఒక్క ముక్కలో. అల్లాగే రాస్తాను'' అంది సంబరంగా.

నాకెందుకో ఆ సాహితీ తపస్విని చూస్తుంటే దిగులు ముంచుకొచ్చింది. సంజెచీకటిలా... ఎవరైనా లేచి దీపం వెలిగిస్తే బావుణ్ణు.

